# మైత్రి

జి.రవీంద్రనాథ్

*EVERY ONE I A FOOL FOR 5 MINUTES A DAY; WISDOM ONSISTS OF NOT EXCEEDING THIS LIMIT !*

న్యూస్ పేపర్ చదువు గానే, చంద్రిక పడ్తున్న హడావుడంతా గమనిస్తున్నాన్నేను. నా ట్టలూ, షేవింగ్ సామా న్లూ, బని యన్లూ, అండర్‌వేర్లూ. అన్నిట్నీ సూట్‌కేస్‌ల కుదురుగా సర్దుతోంది.

''ఎండే ఈ బాబ్లెట్లు కూ పెడ్తున్నాను'' చెప్పింది చంద్రిక.

''అవన్నీ ఎందుకులేవే. వా రోజులేగా'' అన్నాను పే ల్లోంచి తల కొంచెం బయటకు పెట్టి.

''క్షేమ. మీరెప్పుడూ తల ప్పీ తల్నొప్పీ అంటుంటా . మీ ట్రైనింగ్ సెంటర్‌కి దగ్గర్లో మ మల షాపు ఉందో లేదో'' చంద్రిక మాటల్లో నా పట్ల ఆపేక్ష స్పష్టంగా బయటపడ్తోంది.

''సరే నీ ఇష్టం'' చంద్రిక చెప్పిందీ కరక్టే అనిపిం చింది.

వారం రోజులపాటు ట్రైనింగ్ కోసం చెన్నై బయ ల్దేరి వెళ్తున్నాను నేను ఆ రాత్రి. ఆ ప్రయాణం కోసం, దీ మర్చిపోకుండా, ఏమెం పట్టుకెళ్ళాలో ముందు ఒక తెల్లకాగితం మీ లిస్ట్ రాసుకుంది చంద్రిక. ఆ లిస్ట్ దగ్గర పెట్టుకుని, ఒక్కొక్కటే సూ కేస్‌లో పెడ్తోంది. చంద్రిక నేనంటే విపరీత మైన ప్రేమ. అలా హృదయం ంతటితోనూ ప్రేమించే భా ర్య దొరకడం ఓ అదృష్టం అన్నమాట నా విష ంలో అక్షరాలా నిజం. అం త ప్రేమని నేను కూడా తిరిగి తనకు పంచగల్గు తున్నానో లేదో నాకు తెలీ గానీ, తనని ఎప్పుడూ సంతోషంగా ఉంచా మాత్రం సిన్సియర్‌గా త నపడ్తాను.

''సాక్స్ మూడు జతలు సరి తాయిగా?'' అడిగింది చంద్రిక.

''ఊఁ''

''అక్కడ మీ ట్రైనింగ్ సెంట ర్ గదుల్లో గీజర్లు ఉంటా గా? చన్నీళ్ళతో స్నానం చేస్తే మీకు ఊరికే జల బు చేస్తుంది.''

''గీజర్స్ ఉంటాయి లేవే''

''షేవింగ్ సెట్‌తో బాటే వేజ స్ కూడా ఉంచాను. శీతా లం మొదలైపో యిందిగా..''

★★★

చెన్నై చుంగంబాకం హైరోడ్డు లో ఉన్న మా ట్రైనింగ్ సెంటర్‌కి చేరేసరికే ఉదయం ఏడు గం లైంది టైం.

రిసెప్షన్‌లోని రిజిష్టర్‌లో సం కం చేసి నాకు కేటాయించి 312 గది దగ్గరకు వచ్చి తలు తాళం తీస్తుంటే, ప్రక్కనున్న 311 ది తలుపులు తెరుచుకుని ఎవరో బయటకు చ్చారు. యధాలాపంగా ల తప్పి చూశాను.

ఆకాశం రంగు చుడీదార్లో ఉ ంది! నార్త్ ఇండియన్ లా ఉంది!

ఆమె కూడా నా వైపు చూసి ది. బహుశా తనూ ట్రైనింగ్ కే వచ్చిందేమో కాబోలు.

'ఎవరో గానీ చాలా అందంగ ఉంది' అనుకున్నాను, తలుపు తెరిచి నా గదిలోకి అడుగుపె ్టా.


సూట్‌కేస్‌ని బీరువా అరలో ట్టి, సెల్‌ఫోన్ బయటకు తీశాను. చంద్రికకు ఫోన్ చేసి క్షేమంగా చేరానని చెప్పాలి. లేకపోతే చాలా కంగారుపడిపోతుంది.

★★★

స్నానం అదీ ముగించుకుని మెస్‌కి వెళ్ళి, బ్రేక్‌ఫాస్ట్ చేసి మొదటి అంతస్తు లోని లెక్చర్ హాల్-2 లోకి వెళ్ళాను.

అప్పుడు సమయం 9-30.

ఆ ఏర్‌కండిషన్డ్ హాల్‌లో, దేశం నలుమూలల నుండీ వచ్చిన ట్రైనీలు ఉన్నారు. ముందు వరుసలో ఉన్న ఆ ఆకాశరంగు చుడీదార్ అమ్మాయి మీద నా దృష్టి నిల్చింది. వెళ్ళి, ఆ వెనుక ఉన్న సీట్లో కూర్చున్నాను. ట్రైనింగ్ సెంటర్ బోయ్ వచ్చి మాకందరికీ ఫోల్డర్లూ, పెన్నులూ ఇచ్చి వెళ్ళాడు.



వాటితోపాటు అందచేసిన 'లిస్ట్ ఆఫ్ పార్టిసిపెంట్స్'లో చూస్తే తెలిసింది. మా 25 మందిలో ఆమె ఒక్కతే మహిళ అని. సరిగ్గా

A అడల్ట్స్ ఓన్లీ

అప్పుడే యధాలాపంగా వెనక్కు తిరిగి చూసిందామె. మళ్లీ ఒకసారి మా ఇద్దరి చూపులు కలుసుకున్నాయి. ఈసారి పలకరింపుగా నవ్వినట్టు, ఆమె పెదవులు సన్నగా విచ్చుకున్నాయి. నేనూ నవ్వాను. 'హలో' అన్నట్టుగా. ఆమె తిరిగి తల తిప్పేసుకునే లోపు అడిగాను ఇంగ్లీష్‌లో.

"ఏ ఆఫీస్ నుండి వచ్చారు మీరు?"

"ముంబాయ్ రీజినల్ ఆఫీస్. మీరు?" అడిగింది ఇంగ్లీష్‌లోనే.

"విజయవాడ. అయామ్ మధుమూర్తి. మీ పేరు?"

"మైత్రి"

ఇంతలో మాకు క్లాస్ తీసుకునే ఫాకల్టీ వచ్చారు.

మైత్రి చాలా అందంగా ఉంది. అందంగానే కాదు సెడక్టివ్‌గా కూడా ఉంది. గులాబీ రేకుల్లోని ఎరుపునకు కాస్త పసుపూ, కాస్త గంధం కలిపితే వచ్చే రంగులో మిసమిసా మెరుస్తోంది శరీరం. వెనుక నుండి చూస్తే నా విద్యుల్లతే అనిపించేంత సౌందర్యం. బాపు సలహాలు తీసుకుని బ్రహ్మ ప్రత్యేకమైన శ్రద్ధతో మలచిన మనోహర శిల్పంలా ఉందామె.

"గుడ్ మార్నింగ్ జెంటిల్‌మెన్. టుడే, ద సెషన్ ఈజ్ ఆన్ కస్టమర్ సెన్సిటైజేషన్..."

క్లాస్ మొదలైంది.

★★★

పదకొండు గంటలకు మొదటి క్లాస్ అయింది. టీ బ్రేక్‌కి క్లాస్ రూం నుండి బయటకు వచ్చాం.

మా బ్యాచ్‌లో, మైత్రి ఒక్కతే స్త్రీ కావడంతో అందరి చూపులూ, ఆమె వైపునకే తిరుగుతున్నాయి. మాలో బాగా కుర్రాడిలా కనిపిస్తున్న స్టోన్‌వాష్ షర్టు వేసుకున్న అతను ఆమె దగ్గరకు వెళ్ళి పరిచయం చేసుకుని మాటల్లోకి దించాలని చూస్తున్నాడు. అదీ నేను గమనించాను. కిటికీ పక్కనే నిలబడి టీ తాగుతూ స్టోన్ వాష్ చొక్కా అసహనంతో మాటల్ని తుంచేసి నా దగ్గరకు వచ్చింది మైత్రి టీ కప్‌తో.

ఆమె దగ్గరికి రాగానే చక్కటి పరిమళం వీచింది.

"బై ఎనీ ఛాన్స్ మీకు తెలుగు వచ్చా?" అడిగాను.

"నో" అంటూ తల అడ్డంగా ఊపింది. కొంచెం ఆగి, "పెళ్ళయిందా?" అనడిగాను ఇంగ్లీషులో. తలూపి "ఒక పాప" అంది.

నా కళ్ళు ఆశ్చర్యంతో విశాలమయ్యాయి.

"సంతూర్ సోప్ యాడ్స్‌కి ఏదైనా మోడల్‌గా పని చేస్తారా మీరేమైనా చాలా చిన్నగా కనిపిస్తున్నారు. కాలేజ్ అమ్మాయిలా ఉన్నారంటే, కావాలని పొగుడుతున్నట్లనిపిస్తుందేమో"

మైత్రి నవ్వి, అదోలా నావైపు చూసింది. ఆ చూపు, ఆ నవ్వు, సుతిమెత్తగా నా లోపల ఎక్కడో తాకాయి!

★★★

లంచ్ సమయంలో, నేను కూర్చుని ఉన్న టేబిల్ దగ్గరకే వచ్చి కూర్చుంది మైత్రి. ఆమె అలా నా దగ్గరకే వచ్చి కూర్చోవడం నాకు గర్వంగా ఉందో లేదోగానీ, మా మిగతా ట్రైనీలకు మాత్రం అసూయగా ఉంది. అది వాళ్ళు మా వైపు చూసే చూపుల్ని బట్టి తెలుస్తూనే ఉంది.

మైత్రికి తెలుగు రాదు. నాకు హిందీ రాదు. కాబట్టి సంభాషణ అంతా ఆంగ్లంలోనే. దేశవ్యాప్తంగా 200 శాఖలున్న ఒక పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలో మేం అధికారులం. వివిధ ప్రాంతాల నుండి వచ్చాం అందరం ఆ ట్రైనింగ్ ప్రోగ్రాం కోసం.

"మీ వారు ఏం చేస్తారు?" అడిగాను- అన్నంలో పెరుగు కలుపుతూ.

"బిజినెస్"

"మీ పాపకు ఎన్నేళ్ళు?"

"ఆరు"

తర్వాత నా గురించి వివరాలడిగింది.

చంద్రిక గురించి గొప్పగా చెప్పాను. రోటీ తింటూన్నదల్లా ఆగి మరీ వింది. నేను నా భార్య గురించి మాట్లాడుతున్నప్పుడు!

★★★

ఆ సాయంత్రం క్లాసెస్ అయ్యాక "షాపింగ్‌కి వెళ్దామా?" అనడిగింది. తలూపాను.

ఆటోలో బయల్దేరాం, స్పెన్సర్ ప్లాజాకి వెళ్లాం.

ఆటోలో ఆమె నా ప్రక్కన కూర్చున్నప్పుడు, ఆమె శరీరం నా భుజాలకి తగిలింది. ఆ స్పర్శ ఆ మెత్తదనం నాలో చిన్న అలజడిని కలిగించింది. వాళ్ళ పాపకోసం కొన్ని ఆటబొమ్మలూ, భర్తకొక రెడీమేడ్ షర్టూ కొన్నది. ఎస్కలేటర్ మీద ఎక్కి క్రిందికి వస్తుంటే కొద్దిగా తూలింది. అప్రయత్నంగా, నా చేత్తో పట్టుకుని "జాగ్రత్త" అన్నాను పడిపోతుందేమోనని.

★★★

"రిలేషన్‌షిప్ బిల్డింగ్"


మర్నాడు క్లాస్‌రూంలోకి వెళ్ళగానే బోర్డుమీద రాసిన ఆ అక్షరాలు కనిపించాయి. కస్టమర్లను ఉద్దేశించి రాసిందే అయినా, మా ఇద్దరి గురించే రాసినట్లనిపించింది నాకు. ఎందుకంటే, ఒక్కరోజులోనే మైత్రికీ నాకూ మధ్య చాలా స్నేహం ఏర్పడిపోయింది.

ఆ వేళ తను చీర కట్టుకుని వచ్చింది. చీరలో ఆమెను చూడగానే నా కళ్ళు ఏదో అద్భుతాన్ని చూసినట్టు విచ్చుకున్నాయి. చుడీదార్లో కంటే చీరలో చాలా అందంగా కనిపిస్తోంది. ముదురు ఆకుపచ్చ చీరలో, ఆమె శరీరపు తెల్లదనం మరింత ద్విగుణీకృతమై కనిపిస్తోంది. చుడీదార్లో సరిగా తెలీని సౌష్ఠవం చీరలో తెలుస్తోంది. టీ బ్రేక్‌లో చెప్పా- "చీరలో మీరు చాలా ఎక్స్‌క్విజిట్‌గా ఉన్నారు."

నా కళ్ళల్లోకి చూసి నవ్వింది. ఎందుకనోగానీ, అంతదాకా కలగని కొత్త భావం ఒకటి, ఆమెను ఆ చీరలో చూసిందగ్గర్నుండీ మొదలైంది నాలో!

★★★

చంద్రికను వదిలి చెన్నై వచ్చి మూడు రోజులైంది. అయినా తన మీద బెంగగా అనిపించటం లేదు. దీనిక్కారణం, మైత్రితో పెరిగిన మైత్రే కావచ్చు.




రాత్రి తొమ్మిదిన్నర గంటలప్పుడు, నా గదిలో ఒంటరిగా ఉన్నాను. ఏదో ఇంగ్లీష్ మేగజైన్ తిరగేస్తుంటే, ఒక జోక్ కనపడింది. ప్రక్కగదిలో మైత్రి ఉందని నాకు తెలుసు. ఆ జోక్‌లో హ్యూమర్ కాకుండా రొమాన్స్ కూడా ఉంది. దాన్ని మైత్రికి చూపించాలనిపించింది. అనాలోచితంగా లేచి, బయటకు వచ్చాను.

రూమ్ నెం.311 తలుపు తట్టాను. కారిడార్‌లో ఎవ్వరూ లేరు. ట్రైనీ లంతా రిక్రియేషన్ రూమ్‌కి, కౌన్ బనేగా కరోడ్‌పతి చూడ్డానికి వెళ్ళారు.

అంతా నిశ్శబ్దంగా ఉంది. ఒ ...పు తెరుచుకుంది. మైత్రి గులాబీరంగు నైటీ ధరించి ఉంది.

ముందు చుడీదార్లో చూసా ... అదొక స్వీట్‌నెస్! తర్వాత చీరలో! అదొక ఎగ్జైటింగ్ సౌందర్యం! ఇప్పుడు నైటీలో.

ఏ రకం దుస్తులు వేసుకున్నా అవి, ఆ శరీరపు అందాన్నీ ప్రెష్‌నెస్‌నీ ఇనుమడిం పజేసేవిగానే కనిపిస్తున్నాయి. ...ముఖం మీది ముంగురులు, నందివర్ధనం పూవు లాంటి ఆమె ముఖానికి సరిక...త్త తేజస్సునిస్తున్నాయి.

''కమ్'' అంది.

''డిస్టర్బ్ చేయలేదుగా?''

''ఊహు. కూర్చోండి'' కు... చూపిస్తే అక్కడ కూర్చోకుండా బెడ్‌మీద కూర్చున్నాను ఆమె ప్రక్కనే. ''ఈ జోక్ చూడండి'' అంటూ మ్యాగజైన్ తెరిచి ఆమెకు అందించాను. ...మె చదవడానికి ఉపక్రమిస్తుండగా చటుక్కున కరెంట్ పోయింది. అనూహ్య...గా జరిగిందది. గదంతా చిక్కటి చీకటి.

''మైగాడ్'' అంది మైత్రి. ల..., కిటికీ తలుపులు తెరవడానికి ముందుకు వస్తుంటే, నా కాలే తగిలి తూ...పడిపోయింది. ఆ పడటం ఎక్కడో బెడ్ మీదో, నేలమీదో కాదు. సరి... నా ఒళ్ళో! ఆమె వీపు ఛాతీకి తగుల్తోంది. జడలోంచి మధురమైన పరిమ...ం. అప్రయత్నంగా నా చేతులు ఆమెను బంధిం చాయి. మెడ ఒంపులో పెదవ...ను ఆన్చి ముద్దు పెట్టుకున్నాను. ఏదో తీయ దనం ప్రవేశించినట్లు నా పెద...లు ఒణికాయి. మెడమీద ముద్దే అంత తీయగా ఉంటే, ఇక ఆ పెదవుల మీద ...ట్టుకుంటే? కాంక్షగా మైత్రిని నా వైపునకు తిప్పుకున్నాను. ఆమె ప్రతిఘ...స్తుందో లేదో కూడా తెలీడం లేదు. విపరీత మైన ఉద్వేగం. రక్తమంతా ఆ...ంతో నిండిపోతోంది. నైటీ తాలూకు జిప్‌ని లాగాలని నా చేయి ప్రయత్ని...ంది. అరనిమిషంలో ఆ ప్రయత్నం ఫలించింది. బలహీనమైన గొంతుతో ''నో'' అని ఆమె గొణిగింది. ఏదో బలహీనత ఆవ హించేస్తోంది నాకు. ఇన్ని రో...లుగా నాతో ఎన్నెన్నో మాటలు మాట్లాడిన ఆ అందమైన నోటిని నా పెదవు...మూసాను. నా పెదవులడ్డుగా ఉండటం వలనో లేక మెత్తటి ఆ స్పర్శ ...న సంచలనం వలనోగానీ ఆమె 'నో' అని అన్లేదు. మెల్లిగా బెడ్ మీదికి ...ల్చాను. చీకట్లో తెలీడం లేదుగానీ, నైటీ చాలా భాగం చెదిరిపోయింది. కాం...తో రగిలిపోతూ ఆమెపై వాలాను.

సరిగ్గా అప్పుడు- నా జేబు...ని సెల్‌ఫోన్ మోగింది. నాలుగు రింగులు వచ్చాక బయటకు తీసి ఆన్ చే... ''హలో'' అన్నాను విసుగ్గా.

''ఏవండీ! నేను... ''

పరవళ్ళు తొక్కుతూ ఉరికి...స్తున్న ప్రవాహం హఠాత్తుగా వెనక్కు మళ్ళి నట్టు ఏదో ఉలికిపాటు!

''చెప్పు''

''ఏం చేస్తున్నారు?''

కొరడాతో ముఖం మీద ఎ...గో ఛళ్‌మని కొట్టినట్టు అదిరిపడ్డాను.

''.....''

''ఏంటి మాట్లాడరు? మీకెలా ఉందోగానీ నాకు మాత్రం మీమీద చెప్పలే నంత బెంగగా ఉంది. మీ రిటర్న్ జర్నీ టిక్కెట్ సూట్‌కేస్‌లో ఎక్కడపెట్టానో గుర్తుందా? మెస్‌లో భోజనం బాగుంటోందా? బీ-టు ఫ్లాట్‌లో ఉండే నీలిమ దగ్గర నిట్టింగ్ నేర్చుకున్నా నిన్న. మీకోసం స్వెట్టర్ అల్లుతున్నాను. ఈ వింట ర్‌కి, మీరు నేనల్లిన స్వెట్టరే వేసుకోవాలి. సరేనా?''

చంద్రిక మాటల్లోని ఆపేక్ష, అనురాగాలు, నా గుండెకి సూటిగా తగుల్తు న్నాయి.

''సరే, అలాగే''

ఫోన్ ఆఫ్ చేశాను. ఫోన్‌నే కాదు, నాలోని ఆ ఆవేశాన్ని కూడా!

సరిగ్గా అప్పుడే కరెంట్ వచ్చింది. గదంతా వెల్తురు పరచుకుంది. ఆ వెలు తురు నా మనసులోకి కూడా పరుచుకున్నట్లు ఫీలై, సిగ్గుతో తలదించుకుని ''సారీ మైత్రీ'' అన్నాను.

★★★

ట్రైనింగ్ ముగిసింది.

ఆ రాత్రి, మైత్రి నేనూ కలిసే రైల్వేస్టేషన్‌కి వెళ్ళాం. ఆమె ముంబాయికి, నేను విజయవాడకీ ప్రయాణమయ్యాం.

ఆమెకు వీడ్కోలు చెప్పడానికి, ఆమె ట్రైన్ దగ్గరకు వెళ్ళాను.

''మూర్తిగారూ! ఈ వారం రోజుల్లోనే మన మధ్య ఎంతో స్నేహం ఏర్ప డింది. నిన్న రాత్రి మీ వైఫ్ దగ్గర్నుండి ఆ ఫోన్ రాకుండా ఉండుంటే ఏమై ఉండేదో తల్చుకుంటేనే భయం వేస్తోంది. ఆ అపరాధన భావన జీవితాంతం మనల్ని క్షోభ పెడ్తూనే ఉండేది. అయ్ మస్ట్ థాంక్ యువర్ వైఫ్. మనం ఎప్ప టికీ మంచి స్నేహితుల్లా ఉందాం. ఈసారి యల్.టి.యస్. లో మీ భార్యను తీసుకుని ముంబాయ్ రండి. మా ఇంట్లో రెండ్రోజులుండి ముంబాయంతా చూసి వెళ్దురు. సరేనా?'' స్నేహ పూర్వకంగా ఆహ్వానిస్తూ చెప్పింది మైత్రి.

''తప్పకుండా'' అన్నాను.

మైత్రి వెళ్ళాల్సిన ట్రైన్ కదిలింది. ప్లాట్‌ఫాం మీద నిల్చుని చేయి ఊపుతు న్నాను. కిటికీ ప్రక్క నుండి తనూ చేయి ఊపుతోంది. ట్రైన్ వేగమందుకుం టోంది. దూరమౌతోన్న ఆ 'మైత్రీహస్తం' లీలగా కనిపిస్తోంది.

నా జేబులోంచి సెల్‌ఫోన్ తీసి దాన్ని ఆప్యాయంగా ఓసారి తడిమాను.

మా పరిచయం ఒక 'అఫైర్'గా దిగజారకుండా, ఒక 'మంచి మైత్రి'గా మిగి లిపోయేందుకు దోహదపడ్డ ఆ పరికరం మీద హఠాత్తుగా ఇష్టం పెరిగింది నాలో. రోజులో ఒక 'ఐదు నిమిషాలు' మూర్ఖుడౌతాడట మనిషి. విచక్షణా, విజ్ఞతలు ఆ ఐదు నిమిషాల 'పరిధి' దాటకుండా చూస్తాయి!

ఆరోజామె గదిలో, ఆ బలహీన క్షణాల మూర్ఖత్వం నుండి బయటపడేసే విచక్షణ కలిగించేందుకు ఉపకరించిన ఆ మొబైల్‌ఫోన్ ఆన్ చేసాను, నన్ను తన ప్రాణం కంటే ఎక్కువ ప్రేమించే నా చంద్రికతో ''బయల్దేరుతున్నానోయ్! రేపు దయానికల్లా నీ ఒళ్ళోవాల్తాను!'' అని చెప్పడం కోసం, మా ఇంటి నంబర్ నొక్కాను! ★

